

నోరు లేని మేకల్ని బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

# జన స్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 సంచిక : 71 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 05-12-2021 ) పేజీలు : 6

www.Janaswaram.com Google Play JanaswaramNEWS 9642067900


# ప్రముఖులు ఇక లేరు....

**న్యూస్ ( జనస్వరం ) :** వాగ్దేవి వరప్రసాదంగా మన తెలుగునాట నడయాడిన విద్వత్కవి శ్రీ సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారు. బలమైన భావాన్ని... మానవతావాత్వాన్ని... ఆశావాదాన్ని చిన్నచిన్న మాటల్లో పొదిగి జన సామాన్యం గుండెల్లో నిక్షిప్తం చేసేలా గీత రచన చేసిన అక్షర తపస్వి శాస్త్రి గారు. తెలుగు పాటను కొత్త పుంతలు తొక్కించిన ఆ మహనీయుడు ఇకలేరు అనే వాస్తవం జీర్ణించుకోలేనిది. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరినా కోలుకొంటారని భావించాము. ఇంతలోనే ఈ విషాద వార్త వినాల్సి వచ్చింది. శ్రీ సీతారామశాస్త్రి గారు మరణం కేవలం సినీ పరిశ్రమకే కాదు... తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు. వారిని కేవలం సినీ గీత రచయితగా చూడలేము. ఆయన ఏ పాట రాసినా అందులో సాహిత్యం నిక్షిప్తమై ఉంటుంది. శ్రీ సీతారామ శాస్త్రి గారి మరణం వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో లోటు. ఎంతో అప్యాయతను కనబరిచేవారు. ఆయనతో మాట్లాడితే - సాహిత్యం, ఆధ్యాత్మికం నుంచి అభ్యుదయ వాదం, సామ్యవాదం వరకూ ఎన్నో అంశాల గురించి కూలంకషంగా మాట్లాడుతారు.





నిష్కళంక రాజకీయయోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించిన శ్రీ కొణజేటి రోశయ్య గారి మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు. రాజకీయ రంగంలోకి ప్రవేశించిన అనతి కాలంలోనే 1968లో శాసనమండలి సభ్యునిగా ఎంపికైనది మొదలు ఆయన నిరంతరంగా చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తూనే వున్నారు. ఒకసారి శాసనసభకు మరోసారి పార్లమెంటుకు ఎన్నికై మూడు సభలలోను తనదైన శైలితో ప్రత్యేకతను చాటుకున్నారు. 1972లో మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టి ఎందరు ముఖ్యమంత్రులు మారినా మంత్రిమండలిలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. 15సార్లు రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

## క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు



న్యూస్ ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో మృతి చెందారు. జిల్లా పర్యటనలో భాగంగా వెంకటేశ్వర్లు స్వగ్రామం జె.కొత్తూరు వెళ్లి కుటుంబ సభ్యులను పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. అతని తల్లి అమ్మాజీ, సోదరి దుర్గలకు ధైర్యం చెప్పారు. పార్టీ క్రియాశీలక సభ్యులకు వర్తించే ప్రమాద బీమా పథకం కింద రూ. 5 లక్షల చెక్కును వారికి అందచేశారు. వెంకటేశ్వర్లు చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబానికి పార్టీ తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జనసేనాని జనసైనికుల కోసం ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేశ్, జగ్గంపేట నియోజకవర్గం ఇంఛార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఓటియస్ పేరుతో ఫించన్ ఆపేయటం సరికాదు ? 2లో

వరదల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి 3లో

“ జనం కోసమే జనసేన ” లో జనసేన నాయకులు 4లో

రేఖా గౌడ్ ఆధ్వర్యంలో జనసేన లోకి చేరికలు 5లో


## రాజంపేట వరద బాధితులకు ట్విట్టర్ జనసైనికుల ఆర్థిక సహాయంతో గ్యాస్, నిత్యావసర సరుకులు పంపిణీ



**రాజంపేట (జనస్వరం) :** ఇటీవల భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. అయితే రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలంలోని అణగారిపల్లి, తొగురుపేట గ్రామాలు నీట మునిగి చాలా కుటుంబాలు దీనావస్థితికి చేరుకున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ట్విట్టర్ జనసైనికులు కలసి ఆ బాధిత కుటుంబాల కోసం తక్షణ సాయంగా సహాయం చేయాలనుకున్నారు. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 50 కుటుంబాలకు గ్యాస్ సిలెండర్లు, బియ్యం, దుప్పట్లు తదితర నిత్యావసర సరుకులు సరుకులు అందించారు. బాధిత కుటుంబాలు మాట్లాడుతూ ఈ వరద సమయంలో మమ్మల్ని ప్రభుత్వాలు కూడా సరిగ్గా పట్టించుకోవట్లేదు. మా పరిస్థితి చాలా దీనావస్థికి చేరింది. ఇటువంటి సమయంలో మమ్మల్ని ఎవరైనా ఆదుకుంటే బాగుండు అనిపించింది. సమయానికి జనసైనికులు మాకోసం దాదాపుగా 2 లక్షల రూపాయల సరుకులు అందించారు. వారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని, ప్రజలకు అండగా ఉంటున్నామన్నారు. జనసేనాని స్ఫూర్తితో ట్విట్టర్ జనసైనికులు ఈ ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగులకు జనసేన అండగా



**తిరుపతి, (జనస్వరం) :** టీటీడీ గత దశాబ్ద కాలానికి పైగా సొసైటీల (డేటా ఎంట్రీ ఆపరేటర్లు) టైపిస్టు, సీసీటీవీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, విజిలెన్స్ సిబ్బంది, అన్నదానం క్యాంటీన్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, అటవీశాఖ కార్మికులు, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ కార్మికులు, ట్రాన్స్ పోర్టు సిబ్బంది ( మిగతా 3లో )




## ఎడిటోరియల్

# పోలవరం పాచిపోయేనా ? పూర్తయ్యేనా ??

పోలవరం... ఈ పేరు గత రెండు దశాబ్దాలుగా తెలుగు ప్రజల నోళ్ళల్లో నానుతున్న పేరు. బహులార్థసాధక ప్రాజెక్టు ద్వారా సాగు నీటితో పాటు, మిగులు జలాలని కృష్ణానదికి తరలించడం ద్వారా కృష్ణా డెల్టా పయోర్ పాటు, అటు కృష్ణా జలాలని రాయలసీమలో ఉపయోగించడానికి దోహదం పడతాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సాగు భూమి పెరగడమే కాక పరిశ్రమల అవసరాల కోసం కూడా వాడుకోవచ్చు. ఇంత ముఖ్యమైన ప్రాజెక్టు మొదలవడానికే దశాబ్దాల కాలం పట్టింది. ఎప్పుడో బ్రిటీషు వారు ప్రతిపాదించిన ప్రాజెక్టు ఎట్టకేలకు 2004 లో మొదలైంది. ప్రభుత్వాలు మారాయి, పార్టీలు మారాయి కానీ ప్రాజెక్టు మాత్రం అలాగే ఏ వృద్ధి లేకుండా ఉంది.

2018 డిసెంబర్ కల్లా పోలవరం పూర్తిచేస్తాం – మంత్రి దేవినేని. డిసెంబర్ 2021 కల్లా పోలవరం పూర్తిచేసి నీళ్లు ఇస్తాం – మంత్రి అనిల్. ఈ రెండు వ్యాఖ్యానాలు అసెంబ్లీలో 3 సంవత్సరాల వ్యవధిలో చేసారు. వాస్తవానికి తెలుగుదేశం ఉన్నప్పుడు మార్చి 2019కి మట్టి పనిలో 82%, కాంక్రీట్ లో 74%, కట్టడాల్లో 52% పూర్తి చేశారు. అదే వైసిపి పార్టీ వచ్చాక మట్టిపనిలో 84%, కాంక్రీట్ లో 77%, కట్టడాల్లో 67%. చేశారు. అంటే ప్రభుత్వంలోకి వచ్చాక వైసిపి చేసింది చాలా తక్కువ.

**తెలుగుదేశం తప్పులు :**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. అంటే దీని అర్థం దాని పూర్తి బాధ్యత కేంద్రానిదే. కానీ తెలుగుదేశం ప్రభుత్వం దానిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని తీసుకుని తామే టెండర్లు పిలిచారు. అసలు కేంద్ర ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఏముంది? ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం కుడికాలువ ద్వారా కృష్ణా నదికి నీరు తరలించడానికి పట్టిసీమ ఎత్తిపోతలను మొదలుపెట్టారు. పోలవరం పూర్తయ్యాక పట్టిసీమ నిరుపయోగం! ప్రభుత్వం పూర్తిచేసి ఉంటే అసలు ఈ పట్టిసీమ అవసరం ఉండేది కాదు. అంతే కాకుండా కేంద్రంలో పొత్తులో ఉండి కూడా పోలవరం కోసం సవరించిన అంచనాలకి ఆమోదం పొందలేకపోయింది. వెరసి పోలవరం పూర్తి కాకుండానే మిగిలిపోయింది.

**కేంద్రం తిరకాసు :**

పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ కేంద్రం చట్టంలో కేవలం ఇరిగేషన్ కాంపోనెంట్ వరకు మాత్రమే ఖర్చు భరిస్తామని మిగిలింది రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టుకోవాలి అని స్పష్టం చేసింది. అంచనాలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2014 తర్వాత పెట్టుకున్న ఖర్చును మాత్రమే రియంబర్స్ చేస్తామని 2014 ముందు చేసిన ఖర్చు రాష్ట్ర ప్రభుత్వ వాటా అని తేల్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్రం పెట్టిన 13000 కోట్లలో 11600 కోట్లు రాష్ట్రానికి ఇచ్చింది. అంతేకాక 2018-19 ప్రకారం సవరించిన అంచనాలకి (55వేల కోట్లు) ఆమోదం తెలపకుండా కేవలం 2013-14 నాటి అంచనాలకే (29వేల కోట్లు) కట్టుబడి ఉందని చెప్పింది. పైగా పునరావాసం బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పింది.

పెరిగిన అంచనాలకి కారణం పెరిగిన ధరలు, కొత్త భూసేకరణ చట్టం 2014 వల్ల పెరిగిన ఖర్చు. కేంద్రంలో పొత్తులో ఉన్నప్పటికీ టిడిపి ప్రభుత్వం పనులు చేయించుకోలేక పోయింది. కేంద్రం ముఖ్యమైన పునరావాసం రాష్ట్రానికి ఇవ్వడం వల్ల బాధ్యత ఖర్చు పెరిగింది.

**పునరావాసం :**

కేంద్రం లెక్క ప్రకారం ప్రాజెక్టు వల్ల మొత్తంగా లక్షా ఆరు వేల కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం ఆరు వేల కుటుంబాలకు మాత్రమే పునరావాసం కల్పించారు. దేశంలో అన్ని ప్రాజెక్టుల్లో లాగే బాధిత కుటుంబాల గురించి పట్టించుకోకుండా ప్రభుత్వాలు కేవలం ప్రాజెక్టు పూర్తిచేయడం మీదే శ్రద్ధ పెట్టడం వల్ల పేద కుటుంబాలు వలసబాట పెట్టాల్సి వస్తుంది. తాము తరతరాలుగా నమ్ముకున్న భూములు, అడవిని వదిలి ఇటు ప్రభుత్వం పట్టించుకోక ఇలా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పోలవరం బాధితుల వ్యధ మరో నర్మదా డ్యాం బాధితులలాగా అవ్వకూడదు. దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగా పునరావాసం, పరిహారం అందించాలి. పునరావాస కాలనీలు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. జనసేనాని పవన్ పోరాట యాత్రలో భాగంగా పోలవరం పర్యటనలో నిర్వాసితులకు అండగా ఉంటాం అని స్పష్టం చేశారు.



**వైసీపీ ప్రభుత్వ పని తీరు :**

తెలుగుదేశం కేంద్ర ప్రాజెక్టుని తీసుకుని తప్పు చేసింది అని వాదించిన వైసీపీ పార్టీ తాము కూడా ఆ రీతిలోనే ప్రాజెక్టు వాళ్ల కింద ఉంచుకుంది. కేంద్రం మెడలు వంచుతాం అని చెప్పిన వీళ్ళు కనీసం సవరించిన అంచనాలకి ఆమోదం పొందలేకపోయారు. రివర్స్ టెండర్ పేరుతో టెండర్లు పిలిచి పనిని నెలలుగా ఆపేసి కంపెనీని మార్చడం ద్వారా పోలవరం పనులు ముందుకు సాగలేదు! ఉన్న పనిని వేరే కంపెనీకి ఇచ్చి 780 కోట్లు ఆదా చేసినట్టు చెప్పింది. కానీ, ఆ డబ్బు ఏం చేశారు అన్నది వారే చెప్పాలి. యాధృచ్చికమో ఏమో కానీ ఆ గుత్తేదారు చేతిలోనే రాష్ట్రం ప్రధాన ప్రాజెక్టులు అన్నీ ఉన్నాయి. 2019 నుండి ఇప్పటి వరకు కాంక్రీట్లో 5%, మట్టిపనిలో 0.6%, స్ట్రక్చరల్ పార్ట్ లో 15% పని చేసారు. దీనికి అసెంబ్లీలో మంత్రివర్యులు డిసెంబర్ 2021 నాటికి పూర్తిచేస్తాం అని ఎలా చెప్పగలుగుతున్నారు? ఒక పక్క గడువు పొడిగింపు 2022 ఏప్రిల్ నాటికి అని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చారు. కానీ ఇంత పని ఇప్పటివరకు చేసిన పనిని పోల్చి చూస్తే ఈ ఏప్రిల్ కాక ఇంకొక ఏప్రిల్ పట్టేలా ఉంది. పరిహారంలో జాప్యం కారణంగా ఇటీవల వచ్చిన వరదల ధాటికి చుట్టుపక్కల ప్రాంతాలు నీట మునిగాయి. రాష్ట్రంలో సినిమాహాళ్ళ మీద చూపించిన విజ్ఞత ప్రాజెక్టు పూర్తి చేయడంలో పెట్టి ఉంటే పూర్తయ్యేది. విచ్చల విడి అప్పులు, తాకట్టులు చేసి పప్పూ బెల్లాలు పంచడానికి ఉన్న డబ్బు ప్రాజెక్టు మీద ఖర్చు చేయడానికి లేదు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక పరిస్థితి పోలవరం మీద ఉండే అవకాశం లేకపోలేదు.

ఒక పక్క అప్పులు కొండలా పెరిగిపోతుంది. ఇంకో పక్క అంచనాలు పెరుగుతూ పోతున్నాయి. 2004లో 10వేల కోట్లు అంచనాలతో మొదలై ఇవాళ 55వేల కోట్లకు చేరింది. ఇంకో పక్క పునరావాసం గురించి పట్టించుకుకోక నిర్వాసితుల స్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇదేకాక పోలవరం ఎత్తు, ముంపు గ్రామాల విషయంలో ఒడిషా అడ్డంకులు, పర్యావరణ అనుమతులు లేకపోవడం, డిజైన్లు ఆమోదు కాకపోవడం, ఇలా కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నచందంగా పోలవరం పూర్తికి ఎన్నో అడ్డంకులు. మొదటి నుండి జనసేన వైఖరి పోలవరం గురించి చాలా స్పష్టంగా ఉంది. 2017లో మైనింగ్ డంపింగ్ విషయం దగ్గర నుండి 2019 ప్రజాపోరాట యాత్రలో భాగంగా పోలవరం పర్యటనలో పునరావాసం గురించి, ముంపు ప్రాంతం భూములకి ఇవ్వాల్సిన పరిహారం గురించి పవన్ ప్రశ్నించారు. 2019లో భూసేకరణ చట్టం ద్వారా నష్టపోయిన రైతులు, ప్రజల కోసం ఒక అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. 2020 లో నిర్వాసితులు ఇళ్లు కూల్చివేత సమయంలో వారికి అండగా నిలబడ్డారు.

జనసేన ముఖ్య సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా పవన్ కళ్యాణ్ గారు ప్రకృతిని అభివృద్ధిని సమతూకంగా చూస్తూ, నిర్వాసితులకి, గిరిజనులకి అందరికీ సంక్షేమం సమతూకంగా అందే విధంగా విధివిధానాలు రూపకల్పన చేయాలి అని అభిప్రాయపడ్డారు. దేశ ప్రజల కోసం తమ సొంత భూమి, ఆస్తులు ఇస్తున్నప్పుడు వారిని ఆ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా చేయకుండా వారిని ఇబ్బందిపెట్టడం మంచిదికాదని అన్నారు.

ఇందులో తప్పు ఎవరిది? సకాలంలో పూర్తిచేయలేకపోయిన ప్రతి గత పాలకులు దీనికి బాధ్యులే! ప్రాజెక్టు తీసుకొచ్చి రాష్ట్రానికి భారం చేసిన వాళ్ల దగ్గర నుండి అంచనాల్ని ఆమోదింప చేయలేక, టెక్నాలజీని అడ్డు పెట్టుకుని దోబూచులాడుతున్న వారిది కూడా. పోలవరం కల సాకారం కావాలి అంటే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్రప్రభుత్వాలు రాజకీయాలు పక్కనపెట్టి, సహేతుకంగా నిర్వాసితులని, గిరిజనులకి నష్టం పరిహారంతో పాటుగా పునరావాసం కల్పించాలి. సవరించిన అంచనాల్ని ఆమోదించి యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు పూర్తిచేయడంలో ప్రభుత్వాలు కలిసికట్టుగా ముందుకు వెళ్తేనే పోలవరం కల సాకారం అవుతుంది.

#Written By
@harivishalmudra

## ఓటియస్ పేరుతో ఫించన్ ఆపేయటం సరికాదు ?

అరకు, (జనస్వరం) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వన్ టైం సెటిల్మెంట్ పట్టా పేరుతో 10 వేల రూపాయలు వసూలు చేసే విధానాన్ని తీసుకోచ్చాక, ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ కింద పదివేల రూపాయలు కట్టని వాళ్లకి కుటుంబములో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులకు పింఛన్ ఆపేయాలని గ్రామ వార్డు స్థాయిలో వాలంటీర్లకి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పై దీన్ని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ రోజు జనసేనపార్టీ నాయకులు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదాయం సృష్టించాలే గానీ, ప్రజల దగ్గర వసూలు చేయడం సిగ్గు చేటన్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పదివేల రూపాయలు కాదు కదా! పది పైసాలు కట్టేది లేదు అని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేసి, ప్రజలకు వన్ టైం సెటిల్ మెంట్ పేరుతో వసూలు చేసే విధానాన్ని రద్దు చేయాలి. పేదవాళ్లకు ఇది చాలా పెద్ద మొత్తం గనుక ప్రభుత్వం ఆలోచించాలి. ఈ కార్యక్రమములో జనసేనపార్టీ నాయకులు అరకు పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనెడి లక్ష్మణ్ రావు, నియోజకవర్గం నాయకులు బంగురు రామదాసు, అరకు మండల నాయకులు అల్లంగి రామకృష్ణ పాల్గొన్నారు.

# వరదల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**చంద్రగిరి, (జనస్వరం)** : ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ముంపునకు గురైన ప్రాంతాలను, నష్టపోయిన పంటపొలాలను జనసేనపార్టీ చిత్తూర్ జిల్లా కార్యదర్శి మరియు చంద్రగిరి నియోజకవర్గ జనసేన నాయకులు దేవర మనోహర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ కు చెందిన పాతకాల్వ, గొల్లపల్లి, చిగురువాడ, రామనుజపల్లి ప్రజలకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు వారి సొంత భూములను కాపాడుకునే క్రమంలో పేద ప్రజల భూముల వైపు వరద నీటిని దారి మళ్లించడంతో ప్రజలు వారి ఇళ్లను, పంటలను నష్టపోయారని తెలిపారు. ఈ క్రమంలో పంట నష్టపరిహారంలో భాగంగా ప్రభుత్వం ఒక ఎకరాకు కంది రూ.20000, జొన్నకు రూ.25000, వరికి రూ.30000, వేరుశనగ రూ.35000, అరటికి రూ.45000, జామకు రూ.60000, చొప్పున మొత్తం నష్టం విలువ 150 ఎకరాలకు కాను సుమారు రూ.40 లక్షలు ఉండవచ్చని క్షేత్రస్థాయి పర్యటనలో తేలిందని అది ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. జనసేన తరుపున నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు.

# టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగులకు జనసేన అండగా

( మొదటి పేజీ తరువాయి )

వెండర్స్, తిరుమల నిర్వాసితులు, మేళం సిబ్బంది, ఉద్యానవన సిబ్బంది, ముద్రణ సిబ్బంది, డిటిపి ఆపరేటర్లు, పూర్ హోమ్ సిబ్బంది, శ్రావణం సిబ్బంది, పోటు కార్మికులు, ఆలయసిబ్బంది, సమాచార కేంద్ర సిబ్బంది, ఆఫీస్ సబార్డినేట్స్ మొత్తం -4500 మంది) ద్వారా, కాంట్రాక్ట్ పద్ధతిలో ఇండివిడ్యువల్ అగ్రిమెంట్ క్రింద (టీచర్లు, లెక్చరర్స్, డ్రైవర్స్, డాక్టర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మీరాశీ- నాన్ మీరాశీ అర్చకులు, పీస్ రేట్ బార్బర్లు, ప్రోగ్రాం బేస్ట్ కళాకారులు, మొత్తం-2500 మంది), అవుట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా (వైద్య సిబ్బంది, మ్యూజియం సిబ్బంది మొత్తం 1000 మంది) వర్క్ కాంట్రాక్ట్ (పారిశుద్ధ్య కార్మికులు, సులబ్ యఫ్.మం.యస్ కార్మికులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ మొత్తం 7000 మంది) టిటిడిలో పనిచేస్తున్నారు. టిటిడిలో పని చేస్తున్న కార్మికులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి టైం-స్కేల్, రెగ్యులరైజేషన్ హామీని అమలు చేయాలని టిటిడి బోర్డును, యాజమాన్యాన్ని కార్మికులు కోరుతున్న తరుణంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోగా కార్పొరేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నది టిటిడి యాజమాన్యం. ఈ కార్పొరేషన్ విలీనం ద్వారా దాదాపుగా 7500 మంది ఉద్యోగులకు, వారి కుటుంబాలకు అన్యాయం చేస్తుంది టీటీడీ. మా యొక్క సర్వీసును కోల్పోవడం జరుగుతుంది, టీటీడీకి మాకు ఉన్నటువంటి యజమాని - ఉద్యోగి సంబంధం కోల్పోవడం జరుగుతుంది. కార్పొరేషన్లో విలీనం చేయడం వల్ల భవిష్యత్తులో మేము కార్పొరేషన్ ఉద్యోగులుగా పరిగణింపబడతాం కానీ టిటిడి ఉద్యోగులుగా పరిగణింపబడం. కార్పొరేషన్లో కొత్త ఉద్యోగిగా చేరవలసి వస్తుంది. పై విషయాలన్నీ టీటీడీ ఉన్నతాధికారులతో జరిగిన చర్చలలో వివరించినప్పటికీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుంది. టిటిడి యాజమాన్యం వర్క్ కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేయు 7000 మంది ఎవరైతే కాంట్రాక్టర్ల వేధింపులకు గురి అవుతున్నారో వారిని కార్పొరేషన్లో విలీనం చేయడం లేదు. కార్పొరేషన్లో విలీనం వల్ల లబ్ధి కలిగే వారిని విలీనం చేయకపోవడం గమనార్హం. టీటీడీ యాజమాన్యం కార్పొరేషన్ వల్ల లబ్ధి పొందే వర్క్ కాంట్రాక్ట్ ఉద్యోగులైన 7 వేల మందిని కార్పొరేషన్లో విలీనం చేయకుండా, ఇది వరకే దశాబ్ద కాలంపైగా అన్ని ప్రయోజనాలు పొందుతున్న 7500 మంది సొసైటీలు, కాంట్రాక్టు ఉద్యోగులను కార్పొరేషన్లో విలీనం చేయడం అమానుషం, అమానవీయం, సహజ సూత్రాలకు వ్యతిరేకం. టిటిడి యాజమాన్యం గతంలో 5 సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులకు ఏ విధంగా అయితే డి.ఎ, హెచ్.ఆర్.ఎ తో కూడిన టైం స్కేల్ అమలు చేశారు. అదే విధంగా టీటీడీలో వివిధ పద్ధతులలో పనిచేసే ఉద్యోగులందరికీ టైం స్కేల్ ఇవ్వాలని కోరుచున్నాము. వీరి యొక్క న్యాయపరమైన కోర్కెలను అమలు చేయాలని టీటీడీ బోర్డును, యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని కోరుతున్న సందర్భంగా జనసేన పార్టీ వీరికి మద్దతుగా ప్రభుత్వాన్ని వీరి న్యాయపరమైన కోరికలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎడి బిల్డింగ్ వద్ద చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్, రాజారెడ్డి, హేమకుమార్, ఆనంద్, కీర్తన, సుమన్, మునుస్వామి, మరియు జనసైనికులు మనోజ్, బాల, హేమంత్ కుమార్, బాలాజీ, దిలీప్ రాయల్,

# తదేకం ఫౌండేషన్ స్ఫూర్తిని జనసైనికులు ముందుకు తీసుకువెళ్ళాలి :

## - నాదెండ్ల మనోహర్




**రాజమండ్రి, (జనస్వరం)** : మన భద్రత కోసం, దేశం కోసం జీవితాలను త్యాగం చేస్తున్న వీర జవాన్లు తమ జీతాల నుంచి విరాళాలు ఇచ్చి నడుపుతున్న తదేకం ఫౌండేషన్ స్ఫూర్తిని జనసైనికులంతా ముందుకు తీసుకువెళ్లాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. జవాన్లు, సీనియర్లు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో జనసేన పార్టీ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచన మేరకు సేవాకార్యక్రమాలను విస్తరించిన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు చెప్పారు. శనివారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పరిధిలోని శాటిలైట్ సిటీ ప్రాంతంలో జనసేన పార్టీ-తదేకం ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడిరగొయ్యి జెడ్పీ హైస్కూలుకు స్కూల్ బెంచ్ లు, ఫర్నిచర్, క్రీడా సామగ్రి, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, దివ్యాంగులకు ట్రై సైకిల్స్, మహిళలకు కుట్టు మిషన్లు అందచేశారు.అగ్నిప్రమాదంలో ఇంటిని కోల్పోయిన శ్రీమతి నారాయణమ్మ అనే మహిళకు స్థానిక జనసైనికులు-తదేకం ఫౌండేషన్ సంయుక్తంగా సమకూర్చిన రూ. 2 లక్షలు నూతన గృహ నిర్మాణం నిమిత్తం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జగ్గంపేట నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేదలకు తదేకం ఫౌండేషన్ వారు ఇళ్లు కట్టించి ఇచ్చారు. నిస్వార్ధంగా జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఇది రాష్ట్రంలో జరుగుతున్న స్కాములా, జగనన్న కాలనీల్లా కాదు. ఒక నిబద్ధతతో దీనిని ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇలాంటి ఫౌండేషన్ తో కలిసి పని చేస్తున్నందుకు గర్వంగా ఉంది. మహావతార్ బాబాజీ ఆశీస్సులు వారికి ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు. జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ సభ్యులు శ్రీమతి మాధవి, శ్రీమతి సుధ, పార్టీ నాయకులు శ్రీ మేడా గురుదత్ ప్రసాద్, శ్రీ బండారు శ్రీనివాస్, శ్రీ అత్తి సత్యనారాయణ, శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, శ్రీమతి గంటా స్వరూప, శ్రీ వై.శ్రీనివాస్, శ్రీ చెరుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంచుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, (జనస్వరం)** : జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా శ్రీకాళహస్తి మండలం, ఏర్రగుడిపాడు కాలనీలో ప్రజలను పరామర్శించి, యూరవ్ ఎన్నార్ జనసైనికుల సహకారంతో నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. ప్రభుత్వం నుండి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని, నిత్యావసర వస్తువులు కూడా అందించలేదని తెలియజేశారు. 50 కుటుంబాలు ఉండగా కేవలం 4 కుటుంబాలకు మాత్రమే 2,000 ఇచ్చారని, మిగిలిన వారిని ప్రభుత్వం పట్టించుకోలేదని, మా పేదలకు రావాల్సిన డబ్బులు కూడా ఇలాంటి పరిస్థితుల్లో దోచుకుంటున్నారని ప్రజలు బాధను వ్యక్తం చేశారు. 15 రోజులుగా పనులు లేక పూరి గుడిసెల్లో బురదలో పడుకుంటున్నామని, చిన్న పిల్లలు సైతం బురదలో ఉండాల్సి వస్తుందని తెలిపారు. వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి, వరద ఆర్థిక సహాయం అందేలా న్యాయం జరిగేలా చూస్తామని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# "జనం కోసమే జనసేన"లో అరకు జనసేన నాయకులు



**అరకు, (జనస్వరం) :** "జనం కోసమే జనసేన" అనే కార్యక్రమంలో భాగంగా జనసేన సాయి బాబా, దూరియ సన్యాసిరావు, గెమ్మెలి, కొండప్ప ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం, సీసా ముండ గ్రామంలో పర్యటించారు. తరువాత గిరిజనులతో సమావేశమై, ఆయా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు పట్ల చర్చించారు. ఈ సందర్భంగా సాయిబాబా, దురియా సన్యాసిరావు, గెమ్మెలి, కొండప్ప తదితరులు మాట్లాడుతూ గ్రామంలో మంచినీరు వారం రోజుల నుండి అందకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ప్రభుత్వ సంబంధిత అధికారులుకు తెలియదా? అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గ్రామాల్లో ఉన్న సోలార్ మరమ్మతు అవడంవల్ల గిరిజనులకు మంచినీరు అందని ద్రాక్ష వల్లే ఉందని, తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామాల్లోకి వెళ్లి సోలార్ మరమ్మతులు చేపట్టి, గిరిజనులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ తరుపున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ పట్టా పేరుతో డబ్బులు వసూలు చేసే విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రజల తరపున ప్రభుత్వానికి సూచించారు. అనంతరం టీడీపీ, వైసీపీ కార్యకర్తలకు కండువాలు వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో కొర్ర జగన్నాథ్ రావు, జర్నీ అప్పలస్వామి కొర్ర, సింహాద్రి కోనేపు, రమేష్, కుర్ర భీమన్న, జర్నీ సోమన్న తదితరులు చేరారు. అనంతరం జనసేన బృందం ఆధ్వర్యంలో మరమ్మతులో ఉన్న సోలార్ ని పరిశీలించారు.

# గిరిజన మయూరి, ధీంసా నాట్య కళాకారులని ప్రభుత్వమే ఆదుకోవాలి



**అరకు, (జనస్వరం) :** అరకు లోయ గిరిజన ప్రాంతంలో గిరిజన మ్యూజియంలో మయూరి, ధీంసా కళాకారులతో జనసేన పార్టీ అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధి మాదాలా శ్రీరాములు, అరకు వేలి మండల నాయకులు అల్లంగి రామకృష్ణ సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ గిరిజనులు అనేక రకాల వృత్తులు చేసి జీవిస్తుంటారు. గిరిజనులు ధీంసా కళనే నమ్ముకుని బ్రతుకుతున్నారు. మరి కొంత మంది మయూరి నాట్య కళను నమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. కొండల్లో వుండి, పస్థులుండైన సరే ఎక్కడ నుండో వచ్చే పర్యాటకులకు వారి నృత్యాలతో పర్యాటకులను మైమరిపించే ధీంసా, మయూరి నాట్యలతో అలరిస్తుంటారు. వారి కష్టాలకు ప్రతి ఫలం అందటం లేదు. కరోనా కష్ట కాలములో కుడా పర్యాటకులను ధీంసా, మయూరి నాట్యలతో అలరిస్తున్నారు. గిరిజన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి. అందరికి ఆనందాన్ని ఇస్తున్నారు గానీ వారి ఆనందాన్ని కోల్పోతున్నారని, వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నిరసన కార్యక్రమం చేపట్టిన ఉంగుటూరు జనసేన నాయకులు

**ఉంగుటూరు, (జనస్వరం) :** ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం ఛానమిల్లి గ్రామంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని జనసైనికుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించి, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14,15వ ఆర్థిక సంఘం గ్రామ పంచాయతీల నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే పనులకి మళ్లించడాన్ని ఖండిస్తూ, మళ్లించిన నిధులను తిరిగి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడవికొలను జనసేన పార్టీ గ్రామ సర్పంచ్ పాల వెంకన్న, ఛానమిల్లి గ్రామ ఉప సర్పంచ్ కొండపల్లి శేఖర్, గొతు వెంకన్న, నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.

# బీసీల వెన్నుముక విరిచేస్తున్న జగన్

**- పోతిన వెంకట మహేష్**

- నివాళులర్పించిన విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్
- జగన్మోహన్ రెడ్డి పదేపదే బీసీల అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్ బోన్ క్లాస్ అని చెబుతూనే 'బీసీల వెన్నుముక విరిచేస్తున్నారు.
- బీసీ జనాభా గణన చేపట్టాలని అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం.. వాలంటరీ వ్యవస్థ ద్వారా ఈ సమాచారం సేకరించి సుప్రీంకోర్టులో ఫైల్ చేసి ఉంటే బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోల్పోయే వారు కారు



**విజయవాడ, (జనస్వరం) :** తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న పూలే కాంస్య విగ్రహానికి జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, నగర కమిటీ, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు కార్పొరేటర్‌గా పోటీ చేసిన అభ్యర్థులు, యువ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అట్టడుగు వర్గాలు సామాజికంగా ఎదగాలని రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ఉన్నత విద్యను ప్రతి ఒక్కరూ అభ్యసించాలని, నిరంతరం పోరాడినటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, మహిళలకు విద్య ఎంతో అవసరమని, మొట్టమొదటి పాఠశాలను కూడా వారే స్థాపించారని కొనియాడారు. పూలే ఆశయాలను సిద్ధాంతాలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆచరిస్తున్నారని, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతానికి పైగా బలహీనవర్గాలకు చెందిన వారికే సీట్లు కేటాయించారని తెలియజేశారు. వైసీపీ, సీఎం జగన్ రెడ్డి బీసీల ద్రోహం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి పడిపోవడం వల్ల 18 వేల మంది బీసీలు రాజ్యాధికారానికి దూరమయ్యారని బీసీలకు జగన్మోహన్ రెడ్డి భిక్షా అవసరం లేదని, జగన్ రెడ్డికి బీసీలు మద్దతిచ్చి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారన్న విషయం మర్చిపోవద్దు అన్నారు. ఓట్ల కోసం సీట్ల కోసం మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పదేపదే బీసీల అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని చెబుతూ బ్యాక్ బోన్ క్లాస్ జగన్మోహన్ రెడ్డి చెబుతూ బీసీల వెన్నుముక విరిచేస్తున్నారని అన్నారు. 1. పేదింటి ఆడపిల్లలకు పెళ్ళికానుక పథకం రద్దు చేశారని 2. సబ్సిడీ రుణాలు మంజూరు ఎత్తి వేశారని 3. విదేశీ విద్యా పథకం అటకెక్కించారని 4. ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్ కు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ రద్దు చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాపు పేద విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఐఏఎస్ కోచింగ్ తీసుకునేందుకు వారిని దూరం చేశారని 5. బీసీ జనాభా గణన చేపట్టాలని అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం గారు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఈ సమాచారం సేకరించి సుప్రీంకోర్టులో ఫైల్ చేసి ఉంటే బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోల్పోయేవారు కారని జగన్మోహన్ రెడ్డి గారికి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పదేపదే బీసీలను ముభ్యపెడుతున్నారని వారి అభివృద్ధి సంక్షేమం రాజ్యాధికారానికి చిత్తశుద్ధితో ఏనాడు పనిచేయలేదని తెలియజేశారు. బీసీలు జగన్ రెడ్డి చేస్తున్న కుట్రలను కుయుక్తులను గ్రహించి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర కమిటీ సభ్యులు వెన్నా శివశంకర్, శనివారపు శివ, కృష్ణ మోహన్, మురళి కృష్ణ, పల రజిని, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు పసుపులేటి విజయలక్ష్మి, ప్రముఖ న్యాయవాది పిళ్ల శ్రీనివాసరావు బీసీ సంఘం విజయవాడ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, జనసేన నాయకులు బొలిశెట్టి వంశీ కృష్ణ, పిళ్లి శ్రీనివాసరావు, కూరాకుల సురేష్, బాదరాల శివ, రాము, మరూపిళ్ల చిన్నారావు, రాజా నాయుడు, నూనె సోమశేఖర్, గంగాధర్, వడ్డాది రాజేష్, పండు, సాంబశివ, దేవ కృష్ణ, రాజేష్, పొట్నూరి ప్రసాద్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జనసేన వీరమహిళ సుంకర కృష్ణవేణి

తూర్పు గోదావరి, (జనస్వరం) : జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి మానవత్వం చాటుకున్న వైనాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. కాకినాడ నుండి పెద్దాపురం నియోజకవర్గం వెళ్తుండగా మార్గమధ్యలో సామర్లకోట ముత్యాలమ్మ తల్లి ఆలయం దగ్గరలో కాకినాడ నుండి సిరిపురం వెళ్లే వాహనం బైక్ రోడ్డు గుంతలో పడి ఉన్నారు. గాయాలపాలయ్యి స్పృహ లేదు. వారిని అటుగా వెళ్తున్న కృష్ణవేణి గారు చూసి వెంటనే కారు ఆపి తన కారులో దగ్గరలో ఉన్న స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి వారిని అంబులెన్స్ రప్పించి వారికి మెరుగైన వైద్యం అందే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి పంపించారు.

# రేఖా గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ రేఖా గౌడ్ ఆధ్వర్యంలో నందవరం మండలం మాచపురం గ్రామం నుండి వైసీపీ 20 మంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. అనంతరం రేఖా గౌడ్ వీరందరికీ జనసేన పార్టీ కండువాలను కప్పి, అందరినీ జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేఖా గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల గళమెత్తడంలోను, ప్రజల తరపున పోరాటం చేయడంలోనూ జనసేన పార్టీ ఎల్లవేళలా ముందు ఉంటుందని తెలిపారు. సందీప్, వినయ్, పృథ్వి, రఘు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కారదర్శి రవి ప్రకాష్, జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగుల నిరసన దీక్ష

బాపట్ల, (జనస్వరం) : నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల నిరసన దీక్ష చేపట్టారు. దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవానికి రాకుండా దివ్యాంగుల అవమాన పరిచాడు. ఈ సంవత్సరమైనా డిసెంబర్ 3వ తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవానికి రావాలని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెరవేర్చవలసిన హామీలు

1. ఇద్దరు దివ్యాంగుల పెళ్లికానుక ఒకటిన్నర లక్షణాలను ఇస్తానని హామీ ఇచ్చారు.
2 దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.
3 దివ్యాంగుల రాష్ట్ర బడ్జెట్ వెయ్యి కోట్లు విడుదల చేయాలి.
4 దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ 5 శాతం కల్పించాలి.
5 దివ్యాంగుల కుటుంబానికి 300 యూనిట్లు ఉచిత కరెంటు కల్పించాలి.
6 చదువుకున్న దివ్యాంగులు అందరికీ ఉద్యోగాలు కల్పించాలి.
7 వ్యాపారం చేసుకుంటున్న ప్రతి ఒక దివ్యాంగులకు 10 లక్షల రూపాయలు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.
8 ప్రతి ఒక్క దివ్యాంగుడుకి పది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.
9 పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్క దివ్యాంగుడుకి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలి.

ఈ హామీలన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో దివ్యాంగుల సంఘాల నాయకులు కర్లపాలెం మండల అధ్యక్షులు కంది వెంకటరెడ్డి, పిటి పాలెం మండల అధ్యక్షులు కేసని కోటేశ్వరరావు, పొన్నూరు మండల అధ్యక్షుడు షేక్ సుభాని, తాడిశెట్టి శ్రీనివాసరావు, దేవరపు శ్రీనివాసరావు, వల్లగాని రాధాకృష్ణమూర్తి, గంటా నాగమల్లేశ్వరరావు నాయకులు పాల్గొనడం జరిగింది.

# సూళ్ళూరుపేట నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి



**సూళ్ళూరుపేట, (జనస్వరం) :** సూళ్లూరుపేట మండలం వట్రపాలెం గ్రామములో ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరువచ్చిన ఎవరు పట్టించుకోలేదని, 10 సంవత్సరాలు నుండి సీసీరోడ్లు కుడా లేవని, గ్రామస్థులు నెల్లూరు జిల్లా జనసేనపార్టీ సంయుక్త కార్యదర్శి బురకాల లీలామోహన్ గారికి చెప్పడంతో వారు వెంటనే స్పందించి వారి తరుపున సమస్యల పై గ్రామస్తులుతో కలిసి సూళ్లూరుపేట మున్సిపల్ కమీషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# కోవూరు నియోజకవర్గంలో వరద ముప్పు బాధితులను పరామర్శించిన నెల్లూరు జిల్లా కార్యదర్శి షానవాజ్



**కోవూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చి రెడ్డి పాలెం మండలం దామరమడుగు గుంటకట్ట ప్రాంతం మరియు కొత్త కాలువ గిరిజన కాలనీలో నివాసముంటున్న వరద బాధితులను నెల్లూరు జిల్లా కార్యదర్శి మరియు మైనార్టీ విభాగం జిల్లా నాయకులు షానవాజ్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందు వచ్చిన వరద కారణంగా ఆ ప్రాంతమంతా జలదిగ్బంధంలో బాధితులు సర్వం కోల్పోయి, ప్రాణాలు అరచేతిలో పట్టుకుని కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. కనీస తాత్కాలిక వసతి కల్పించి వారికి ప్రభుత్వం ద్వారా ఇల్లు కట్టి ఇవ్వాలని, ఇంటిలో కనీసం సామాన్లు ఇచ్చి ప్రభుత్వం వారికి భరోసా కల్పించాలని, అలాగే గుంటకట్ట ప్రాంతంలో నివాసం ఉన్న వారికి కనీసం వాలంటరీ వ్యవస్థ కూడా అందుబాటులో లేదని, వృద్ధాప్య పెన్షన్ కూడా ఇవ్వడం లేదని చాలామంది వృద్ధులు కన్నీళ్లు పెట్టుకోవడం జరిగింది. అలాగే కొత్త కాలువ గిరిజన కాలనీలో ఉండే వారికి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి గిరిజనులు అమాయకులు వీరు ఏమీ అడగలేరు అని వారికి బిస్కెట్ ప్యాకెట్ ఇచ్చి వారిని మరింత క్షోభకు గురి చేయడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదు అని జనసేన తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎక్కడ పేద బడుగు బలహీన వర్గాలు ఇబ్బందుల్లో ఉన్న, కష్టాల్లో ఉన్న జనసేన పార్టీ ముందు ఉంటుందని, అలాగే జనసేన పార్టీ వారికి నేను అని భరోసాగా నిలుస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతసాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్, జన సైనికుడు జాషువా, స్థానిక జనసేన పార్టీ నాయకులు ఇబ్రహీం, అల్తాఫ్ హుస్సేన్ సంధాని భాష మరియు స్థానికులు పాల్గొనడం జరిగింది.

# అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడికి ఆర్థిక సాయం

నూజివీడు, (జనస్వరం) : పట్టణంలో నీలపు ప్రసాద్ అనే జనసైనికుడు కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ సూచన మేరకు ప్రసాద్ ను పరామర్శించి వైద్య సేవల నిమిత్తం రూ.10,000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం ఒక్క జనసేనపార్టీకే సాధ్యమన్నారు. అలాగే భవిష్యత్ లో పార్టీ తరపున వారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం నాగబాబు, కొమ్మూరు గ్రామ నాయకులు జంధ్యావుల అనిల్ పాల్గొన్నారు.



# వరదల వల్ల దెబ్బతిన్న రహదారులను సందర్శించిన ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు, (జనస్వరం) :** నియోజకవర్గంలోని చేజర్ల మండలంలో భారీ వర్షాలు, వరదల కారణంగా కొట్టుకుని పోయిన పెరుమాళ్ళ పాడు నుండి చలపనాయుడు పల్లి వెళ్లే రహదారిని జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, స్థానిక జనసైనికులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని పెన్నా పరివాహక ప్రాంత మండలాలైన అనంతసాగరం, ఆత్మకూరు, సంగం, చేజర్ల మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ఇదే విధంగా కొట్టుకుపోవడం జరిగిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ రహదారులను, ప్రభుత్వం వెంటనే తాత్కాలికంగానైనా మరమ్మతులు చేసి, రాకపోకలకు అనుకూలంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైల్వే ఉద్యోగుల మహా నిరాహార దీక్షకు జనసేన మద్దతు

**- ఈ దేశానికి రైతులు, సైనికులు, ఎంత ముఖ్యమో రైల్వే కార్మికులు అంతే ముఖ్యం.**

**- రైల్వే కార్మికులు రోడ్డు ఎక్కి దీక్షలు ధర్నాలు చేయడం బాధాకరం.**

**- రైల్వే కార్మికులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తు ప్రజలకు సురక్షితమైన సేవలు అందిస్తున్నారు.**



**కాజీపేట, (జనస్వరం) :** జనసేన పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ ఆకుల సుమన్ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు బైరి వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ఈ రోజు తెలంగాణ రైల్వే జేఏసీ తలపెట్టిన 30గంటల దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ మేరకు బైరి వంశీ కృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు తెలంగాణాను అణిచివేతకి గురిచేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భాగం ఆయన కాజీపేట జంక్షన్ కి అన్ని హంగులు అర్హతలు ఉన్న 40 సంవత్సరాల పైగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అధే విధంగా కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, దశాబ్ద కాలంగా తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న కార్యరూపం దాల్చలేదు. ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ ప్రజాప్రతినిధులు మౌనం, చట్టసభలలో కాజీపేట సమస్యలను లేవనెత్తకపోవడం, చర్చలు జరపకపోవడం వలన కాజీపేటకు తీరని లోటు జరిగింది. ఇప్పుడు కొత్తగా తలెత్తిన మరో సమస్య రైల్వే కార్మికుల ‘‘లోకో పైలెట్స్ అండ్ అసిస్టెంట్ లోకో పైలెట్స్, గార్డులకు సంబంధించిన ఎక్స్ ప్రెస్ రైళ్ళ క్రూ లింక్లను కాజీపేట్ నుంచి విజయవాడ తరలించారు. విజయవాడకు తరలించిన క్రూ లింక్ల ఎక్స్ ప్రెస్ ట్రైన్లను వెంటనే కాజీపేట్ క్రూ డిపోకు తరలించి రైల్వే జేఏసీ నాయకుల డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శేషాద్రి సందీప్, మహమ్మద్ ఇబ్రహీం, కొండ్రా సాయి ప్రతాప్, మెడిద ప్రశాంత్, లైదేల్లా రాకేష్, సంతోష్, నవీన్, అన్వేష్, ఉమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు

# దేవాలయాల పరిసరాల్లో మద్యం దుకాణాలను తొలగించాలి



**కోవూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం పరిధిలోని విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వ స్వామి దేవస్థానం నుంచి భక్తులు సముద్ర స్నానానికి వెళ్లే మార్గంలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయడాన్ని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు విడవలూరు మండలం జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ కమతం శ్రీనాధ్ యాదవ్ గారి ఆధ్వర్యంలో వెంటనే మద్యం దుకాణం తొలగించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. అనంతరం ఈ విషయం మీద విడవలూరు మండల తహాశీల్దార్ గారికి మద్యం దుకాణం తొలగించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, కోవూరు నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు నరాలశెట్టి మహేష్, విడవలూరు మండలం జనసేనపార్టీ నాయకులు శివ, వరప్రసాద్, శ్రీను, వావిళ్ళ హరికృష్ణ, గోవిందస్వామి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# నవరసాల స్వరశాల ఘంటసాల గారు

## - పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** గానగంధర్వుడు, అమరగాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ శ్రీమతి పాలవలస యశస్వి ఘనంగా శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా యశస్వి గారు అయ్యకొనేరు వద్దనున్న ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విజయనగరం జిల్లాలో సంగీత కళాసేవలు అందిస్తున్న ఘంటసాల స్మారక కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.భీష్మరావుకు, ధవళ సర్వేశ్వరరావు, అబ్బులు, మరియు మహిళా గాయకులు శ్రీవల్లి, జయంతిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యలనగరం మన విజయనగరంలో అమరగాయకుడు ఘంటసాల వారాలుచేసి సాగించిన సంగీత అభ్యాసం తదనంతర కాలంలో సినిజగత్తులో సాటిలేని మధురగాయకుడుగా తెలుగు అభిమానులు హృదయాలను దోచుకున్నారని అన్నారు. గంధర్వులకైనా సాధ్యపడని తన గానామృతంతో భగవద్గీత, భక్తి, వినోదం, విషాద, ప్రేమ పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. అందుకే నవరసాల స్వరశాల ఘంటసాల అని ఆమె అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), దాసరి యోగేష్, మోపాడ అనిల్ కుమార్, ఆమరేష్, శ్రీను, రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పత్తికొండ జనసేన నాయకులు రాజశేఖర్



**పత్తికొండ, (జనస్వరం) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గము మద్దికేర మండలంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను జనసేన నాయకులు రాజశేఖర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురిసిన అధిక వర్షాలకు పత్తికొండ, మద్దికేర మండలాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని పొలంలోనే కుళ్ళిపోవడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, కరువు సహాయక నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకునే అంతవరకూ జనసేన పార్టీ తరఫున పోరాడతామని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఉల్లి, పత్తి, మిరప పంటలకు ఎకరాకు 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. కానీ వారికి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదు. పప్పు శనగ, వాము పంటలకు ఎకరాకు 40000 వేల రూపాయల చొప్పున నష్టం జరిగిందని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలని జనసేన పార్టీ తరుపున ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, రావుల అంజి, అనిల్, వీరేష్, చిన్న, పెండేకల్ రవి, జయరాముడు, జీవన్ కుమార్, పులి శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

కొవ్వూరు ( జనస్వరం ) : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం జనసేనపార్టీ తరుపున లగడపాటి రామ లక్ష్మమ్మ రమానాయుడు దివ్యాంగుల ఆశ్రమం & వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు దివ్యాంగులకు జనసేన పార్టీ భరోసాగా ఉంటుందని వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. జనసేనపార్టీ దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తిరుగుడుమెట్ట , పోతుల దుర్గాప్రసాద్, అన్నదేవారపేట చెవురి రాము, చెవురి నాగరాజు, గజ్జరం అవుడు సీతారామ్, పెద్దేవం కొనగల వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.







